



సి. వెంకటకృష్ణ

# సేప్టేపేబి

*(గత సంచిక తరువాయి)*

మీనాక్షి మధురై నుండి తిరిగివచ్చిన రెండు రోజులకి శ్రీకాంత్, ఫోను చేశాడు. "హల్లో మీనా గుడ్ మార్నింగ్" అన్నాడు శ్రీకాంత్.

మీనాక్షి శ్రీకాంత్ గొంతు గుర్తుపట్టింది. "హలో ఎట్లా ఉన్నారు?" అని అన్నది, మాట్లాడటం ఇష్టం లేకపోయినా.

"రెండు రోజులుగా నీ కోసం ట్రై చేశాను."

"సారీ, నేను ఊళ్లో లేను. మా ఊరు వెళ్లాను."

"ఏమిటి విశేషాలు?"

"అంతా మామూలే-ఇంతకీ మీరు వెళ్లిన పని పూర్తయిందా?" అని ఏమీ తెలియనట్టు అడిగింది మీనాక్షి.

"అనుకొన్నదానికన్నా ముందుగానే పనులవుతాయి. ఎప్పుడు కలవటం?" అడిగాడు శ్రీకాంత్...

"ఆఫీసులో పని అధికంగా ఉంది. అదీకాక మళ్లీ ఊరికి వెళ్లాల్సి వస్తుంది. నాలుగైదు రోజులు పడ్తుంది. ఆ తరువాతనే..."

"అలానా, నేను సింగపూర్ బహుశా వెళ్లుతాను. ఆఫీసు పని..." అన్నాడు.

అక్కడ కూడా ఈలాంటి వ్యవహారం కాదు గదా అని మనసులో అనుకొని, "అలానే శ్రీకాంత్, నాలుగు రోజుల తరువాత మాట్లాడదాం" అని ఫోను పెట్టెయ్యబోతూంటే,

"ఓకే మీనా... అని అంటూ ముద్దుపెట్టుకొన్నట్లుగా చప్పుడు చేశాడు.

మీనా ఫోను పెట్టేసింది-తిట్టుకుంటూ.

శ్రీకాంత్‌తో మాట్లాడిన రెండు నిమిషాలకే వనజ, మీనాక్షి గదిలోకి ప్రవేశించింది. "ఏం మేడమ్, సీరియస్‌గా వున్నారు?" అడిగింది, మీనాక్షి ముఖకవళికలు పరిశీలిస్తూ,

"ఇంతకు మునుపే శ్రీకాంత్ ఫోను చేశాడు" అని, అతనితో జరిగిన సంభాషణంతా చెప్పింది.

"వెరీ గుడ్. ప్రస్తుతం మనం చెయ్యవలసిందదే. విషయాలు పూర్తిగా తెలిసి పరిష్కారం కావాలిగా?" అంది వనజ

"విశాఖ నుండి ఏమన్నా వార్తలు?" అడిగింది మీనా, వనజ కట్టుకొన్న టెస్టెడ్ జరీ అంచు చీర చూస్తూ. గంధం రంగు చీరె, నల్ల బోర్డర్, దాని మీద సున్నితమైన జరీ డిజైన్ చాలా బాగుంది అని అనుకొన్నది.

"వార్త ఉన్నది. ఇదంతా వాస్తవమా లేక కేవలం కథా? అన్న అనుమానం కలుగుతోంది. శ్రీకాంత్ అసలు పేరు వెంకటేశ్వర్లు. అతను చేసుకొన్న అమ్మాయి పేరు-పార్వతి, ఆ అమ్మాయి ఊరు శ్రీకాకుళం. ఆ అమ్మాయి ఎలిమెంటరీ స్కూల్లో పని చేస్తోంది. ఈ శ్రీకాంత్‌కి ఆమెతో ఎలా పరిచయం కలిగిందో తెలియదు సంవత్సరం క్రితం పార్వతి మగ శిశువుని కన్నది. పార్వతికి తండ్రి లేదు. తల్లి కూడా తనతోనే ఉంటున్నది. సంవత్సరం క్రితం, వెంకటేశ్వర్లు అంటే శ్రీకాంత్ పార్వతినీ, ఆమె శిశువునూ వదిలేశాడు. ఆమెను స్వీకరించలేదు. కాపురం నిలబెట్టాలని ప్రయత్నించారు. ఈ బెడద వదిలించుకోవటానికి కొంత కాలం కోల్‌కతాలోనూ, ఢిల్లీలో కొంత కాలం, పేర్లు మార్చుకొని ఇప్పుడుడు మద్రాసులోనూ ఉంటున్నాడు." అని కథంతా పూసగుచ్చినట్టు చెప్పింది.

మీనాక్షి కథనంతా చాలా శ్రద్ధగా వింది. "వనజా, కేసు పెట్టింది పార్వతేగా?"

"అవును, ఫ్యామిలీ కోర్టులో కేసు పెట్టింది."

నిమిషం పాటు ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు.

మీనాక్షి నెమ్మదిగా అన్నది, "పార్వతిని వదిలించుకొని, నన్ను

చేసుకోవాలనుకొన్నాడు."

"అవును. పెళ్లి అయిన తరువాత, నీకంతా తెలిసినా నువ్వేం చేయగలవు?"

మీనాక్షి, తనలో తాను వైరాగ్యంగా నవ్వి, "అవును, పెళ్లి కాక మునుపు స్త్రీకి, పెళ్లైన స్త్రీకి ఎంతో తేడా ఉంటుంది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నట్టే-తరువాత చేసేదేమీ లేదు."

మీనాక్షి, వాస్తవాన్ని గ్ర... ...ందని సంతోషించింది వనజ. "ఇప్పుడేం చేద్దాం?" అడిగింది.

"నాకు శ్రీకాంత్‌తో కమిట్‌మెంట్ కాలేదు కనుక నేను సేఫ్. అతను చీట్, సంఘద్రోహి. తేలిగ్గా వదలను. పార్వతి కాపురం నిలబడాలి!" అంది మీనాక్షి పట్టుదలతో

"భేష్! మీ నిర్ణయం చాలా బాగుంది-నేను చేయగలిగింది చేస్తాను" అని అంటూ ఉండగా, మేనేజర్‌గారి నుండి ఫోను వచ్చింది. అర్జెంటుగా ఓ సారి రమ్మనమని.

"ఒకే మళ్లీ కలుస్తాను" అంటూ మీనాక్షి మేనేజర్ గదికి వెళ్లింది.

**000**

వారం రోజులు ఏడు నిమిషాలుగా గడిచిపోయినయ్. టేబుల్ ముందు కూర్చొని, గోడకి వేలాడుతున్న రాధాకృష్ణుల క్యాలెండర్ చూస్తూ, వారం లోపు సింగపూర్ నుంచి తిరిగి వస్తానన్న శ్రీకాంత్ తిరిగి వచ్చాడా లేదా అని ఆలోచిస్తున్నది మీనాక్షి. ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తింది.

"మేడమ్, శ్రీకాంత్ గారట..." అన్నది రిసెప్షన్ క్లార్క్

"ఒకే ఇవ్వండి."

"హలో మీనా, నేను శ్రీకాంత్‌ని-గుడ్ మార్నింగ్!"

"మీరేనా, గుడ్ మార్నింగ్-ఎప్పుడు వచ్చారు?

"నిన్న సాయంకాలం. ఓ చిన్న విషయం..."

"ఏమిటి చెప్పండి."

"నన్ను వెంటనే రమ్మనమని విశాఖ నుండి ఫోను వచ్చింది. సాయంకాలం వెళ్లుతున్నాను. బిజీగా ఉన్నాను. మూడు-నాలుగు రోజుల తరువాత కలుస్తాను" అన్నాడు శ్రీకాంత్ అన్నాడు.

"వైజాగ్‌లో పనులు ఎప్పుడు పూర్తి అవుతయ్?"

"అన్నీ బాగుంటే-నాలుగు రోజుల్లో పూర్తి అవుతయ్ తరువాత... ఏ సమస్యా ఉండదు."

"ఇంతకీ ఏమిటి ఆ వ్యవహారం?" ధైర్యంగా అడిగింది మీనాక్షి

"అదంతా ఇంటి గొడవ. తరువాత చెప్పుతాలే."

"ఒకే, మళ్లీ కలుద్దాం" అని మీనాక్షి ఫోను పెట్టేసింది. రిసెప్షన్‌కి ఫోను చేసి," వనజను రమ్మనమని చెప్పండి" అంది.

"వనజ గారు ఇంకా రాలేదు. గంట ఆలస్యంగా వస్తానని కబురు చేశారు."

శ్రీకాంత్ అంత అర్జెంగా వెళ్లటానికి ఏం కారణం అయి ఉంటుందా అని ఆలోచిస్తూ చప్రాసీని కాఫీ తెచ్చిపెట్టమని చెప్పింది.

**000**

వనజ, ఇంటి నుండి ఆఫీసుకి బయల్దేరుతుండగా విశాఖ నుండి రామారావు ఫోన్ చేశాడు.

"ఒక ముఖ్యవిషయం..."

"ఏమిటది?"

"శ్రీకాంత్ గారి కేసు, ఫైనల్‌గా గురువారానికి పోస్ట్ అయింది. ఆ రోజు విషయమంతా తేలిపోతుంది."

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

"చాలా థ్యాంక్స్ అన్నయ్యా. నేనూ, మీనాక్షిగారు రావటానికి ప్రయత్నిస్తాము. ఇంతకీ సరిత వివాహముహూర్తం..."

"బహుశా శ్రావణమాసంలో ఉంటుంది" అన్నాడు రామారావు-ఫోన్ క్లిక్ అన్నది.

మామూలుగా బస్సులో ప్రయాణం చేసే వనజ, చాలా ముఖ్యమైన వార్తను మీనాక్షికి చెప్పాలని, ఆటో ఎంగేజ్ చేసుకొంది. వనజ, ఆటో దిగి గబగబా ఆఫీసులోని మీనాక్షి గదిలోకి వెళ్లింది.

వనజను చూసి నవ్వుతూ ఆహ్వానించింది మీనాక్షి.

బుజాన ఉన్న హ్యాండ్ బ్యాగ్, పక్కన కుర్చీలో పెట్టి, "మేడమ్, ముఖ్యమైన వార్త. శ్రీకాంత్ కేసు వైజాగ్‌లో గురువారానికి ఫైనల్‌గా పోస్టయిందట" అంది-చాలా సీరియస్‌గా.

"అవును. ఇంతకు మునుపే శ్రీకాంత్ ఫోను చేశాడు" అన్నది మీనాకి సంభాషణ సారాంశం వివరిస్తూ.

"మరి ఏం చేద్దామనుకొంటున్నారు?" అడిగింది వనజ.

"నువ్వు చెప్పు ఏం చేస్తే బాగుంటుందో" అన్నది మీనాక్షి.

"ఈ సమస్య ఇలా కొనసాగకుండా వెంటనే మనం కూడా వైజాగ్ వెళితే సమస్య వెంటనే పరిష్కారం అవుతుందని నా నమ్మకం" అంది వనజ, నిశితంగా ఆలోచిస్తూ.

"వనజా, నువ్వు చెప్పింది చాలా కరెక్ట్, సమస్య పరిష్కారం కావాలంటే వెళ్లితీరాలి. రేపు వెళితే బుధవారం చేరుతాం. గురువారం అక్కడ కేసు కదా. రహస్యంగా జరగాలి. రేపటికి అన్ని ఏర్పాట్లు చెయ్యి" అంది మీనాక్షి, వనజ ఇచ్చిన సలహాను మెచ్చుకుంటూ.

"అలానే అన్ని ఏర్పాట్లు చేస్తాను" అని నవ్వుతూ లేవబోతుంటే, "వనజా, నన్ను మేడమ్-అని సంబోధించకు. నాకు అది ఇష్టం లేదు. వియార్ సిస్టర్స్. కావాలంటే అక్కా అని పిలువు" అంది మీనాక్షి.

వనజ, మీనా విశాలహృదయానికి సంతోషంతో థ్యాంక్స్ చెప్పి లేచింది.

**000**

వైజాగ్ మీనాకి కొత్త ఊరు.

వాతావరణం కూడా బాగా నచ్చింది.

"అక్కా, నేను వైజాగ్ వచ్చినప్పుడల్లా బీచ్ వొద్దున ఉన్న కాళీ ఆలయం దర్శించుకుంటాను. నీకు ఇష్టమైతే వెళదాం" అంది వనజ "తప్పకుండా వెళ్లాలి. అంతకన్నా అదృష్టం ఏముంటుంది? రెండు నిమిషాల్లో వస్తాను" అని గదిలోకెళ్లి చీర మార్చుకుంది. సన్నగా, పొడవుగా ఉన్న మీనాక్షికి లేతరంగు, గులాబీ, వాయిల్ చాలా బాగా సూట్ అయింది. అధికంగా అలంకరించుకోకుండా సున్నితమైన మైల్డ్ పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసికొంది.

'మీనా ఇంత అందంగా, చలాకీగా ఉంటుంది కనుకనే శ్రీకాంత్ ఇంత నాటకం ఆడుతోంది' అనుకొన్నది వనజ.

"నేను రెడీ. వెళదామా?" అంది మీనాక్షి, హ్యాండ్ బ్యాగ్ అందుకొని.

మీనాక్షి, విశాఖ బీచ్‌ని చూసి థ్రిల్ అయింది. పది నిమిషాల్లో కాళికామ్మవారి ఆలయం ముందు ఆటో ఆగింది. ఇద్దరూ ఆలయం లోకి ప్రవేశించి అమ్మవారికి నమస్కారం చేసి, ప్రదక్షిణ చేశారు.

మీనాక్షి అమ్మవారిని ప్రార్థించింది. అర్చన, తన తల్లిదండ్రుల పేరున చేయించింది. టెంకాయ కొట్టి, తీర్థం పుచ్చుకొని, కొబ్బరి ప్రసాదం తింటూ అంది. "వనజా, ఈ ఆలయం నాకు ఎంతగానో నచ్చింది. ఎదురుగా, ప్రశాంతంగా ఉన్న సముద్రం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. తుఫానులో బీభత్సంగా ఉండే సముద్రం,

ఆలయంలో ఉన్న కాళికా దేవి అంత భయంకరంగా ఉంటుంది. రెండు రూపాలూ అమ్మవేగా?" అంది మీనాక్షి, ఎదురుగా ఉన్న సముద్రాన్ని చూస్తూ.

"అక్కా చాలా బాగా చెప్పావు. ఇంత స్పష్టంగా నేను ఎన్నడూ వినలేదు."

మీనాక్షి, కళ్ళు మూసుకొని రెండు నిమిషాల పాటు నిశ్చలంగా, ధ్యానంలో కూర్చుంది. ఇది గమనించి వనజ ఏమీ మాట్లాడలేదు. మీనాక్షికి ఇంత భక్తి ఉండటం చూసి వనజ ఆశ్చర్యపోయింది.

మీనాక్షి, నెమ్మదిగా కళ్లు తెరచి చూసింది. బాగా చీకటి పడినట్టు అనిపించింది. అంత చీకట్లోనూ వెన్నెల కాంతిలో కడలి కెరటాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"వనజా, పొద్దుపోయింది. ఇంక వెళదామా?" అంది మీనాక్షి.

సరే నన్నట్టు వనజ తలఊపింది.

పది నిమిషాల్లో ఇద్దరూ హోటల్ చేరుకొన్నారు.

"అక్కా, నేను రేపు పొద్దున పదిన్నరకి వస్తాను. నువ్వు రెడీగా ఉండు. మీ అన్నయ్య కూడా కోర్టుకి వస్తాడు" అని సెలవు తీసుకొని వనజ ఆటో ఎక్కింది.

000

"అక్కా నువ్వు ఇక్కడే కూర్చో. ఇప్పుడే కోర్టు హాల్లోకి రావద్దు. నేను వచ్చి పిలిచేవరకు ఇక్కడే ఉండు." అని పదే పదే చెప్పి వనజ వెళ్లింది.

రామారావు, వనజతో చెప్పాడు "నువ్వు మీనాక్షిని తీసుకొచ్చి-మూలగా కూర్చో. లాయరుగారు వచ్చారు మరి శ్రీకాంత్ ఏడి?" అన్నాడు.

వనజ ముందు సీట్లలోని వారిని పరిశీలించి, "అన్నయ్యా, ఆ ముందు సీట్లో రెండో వ్యక్తి శ్రీకాంత్" అన్నది.

"వరండాలో పిల్లవాడిని ఎత్తుకు నిలబడిన ఆవిడ పార్వతి అయిఉండవచ్చు-ఆమె పక్కన ఉన్న పెద్దావిడ పార్వతి తల్లి కాబోలు" అంది వనజ

"అవును. నువ్వు కరెక్ట్‌గా గెస్ చేశావు. ఏదైనా పదినిమిషాల్లో తెలుస్తుంది."

"పార్వతి లాయరుగారు?" అడిగింది వనజ.

"అవధానులు, సీనియర్. ఆ తలపాగా ఆయన" అని రామారావు అవధానులుగారిని చూపించాడు.

"ఇదంతా ఓ సినిమా కథగానో లేక డ్రామాలా ఉంది అన్నయ్యా" అంది వనజ.

"అన్నింటిని మించిన ఆశ్చర్యకరమైనవి, నిత్యజీవితంలోనే జరిగేది."

కోర్టు చప్రాసీ, కోర్టు 'హాజరై' అని అన్నాడు.

"అతను హైదరాబాదతను. అందుకే ఉర్దూ పదాలు ఎక్కువగా వాడుతూ ఉంటాడు" అని రామారావు అంటూ ఉండగా, ఫ్యామిలీ కోర్టు జడ్జిగారు బెంచెక్కి ఉన్నతాసనంలో కూర్చున్నారు.

"ఆయన అనుభవం, నిజాయితీ, అవగాహన, ఉన్న సీనియర్ జడ్జిగా పేరుంది. అందరికీ ఆయనంటే గౌరవం ఉంది" అన్నాడు రామారావు.

వనజ, రామారావు వెనక బెంచీల్లో కూర్చొని కోర్టు పని తీరును తిలకిస్తున్నారు.

"అక్కా, చాలా బాగా చెప్పావు. ఇంత స్పష్టంగా నేను ఎన్నడూ వినలేదు." మీనాక్షి, కళ్ళు మూసుకొని రెండు నిమిషాల పాటు నిశ్చలంగా, ధ్యానంలో కూర్చుంది. ఇది గమనించి వనజ ఏమీ మాట్లాడలేదు. మీనాక్షికి ఇంత భక్తి ఉండటం చూసి వనజ ఆశ్చర్యపోయింది. మీనాక్షి, నెమ్మదిగా కళ్లు తెరచి చూసింది. బాగా చీకటి పడినట్టు అనిపించింది. అంత చీకట్లోనూ వెన్నెల కాంతిలో కడలి కెరటాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

పదిహేను నిమిషాల తరువాత శ్రీకాంత్- వెంకటేశ్వర్లు కేసు విచారణకి వచ్చింది.

"అమ్మా, మీనాక్షి గారిని పిలు. ఇక్కడ మూలగా కూర్చోపెట్టు" అన్నాడు రామారావు.

వనజ, అయిదు నిమిషాల్లో మీనాక్షిని తీసుకొచ్చి మూలగా బెంచి మీద కూర్చోపెట్టింది. లాంఛనంగా రామారావుకు, మీనాక్షిని పరిచయం చేసింది.

లాయరు వీరారెడ్డిగారు, శ్రీకాంత్-ఉరఫ్ వెంకటేశ్వర్లుని సాక్ష్యం చెప్పటానికి, బోనులో నిలబెట్టారు. దేవుడి మీద ప్రమాణం చేసి వెంకటేశ్వర్లు అన్నాడు.

"నేను, విశాఖ ఇంజినీరింగ్ మొదటి శ్రేణిలో పాసైనాను. ప్రతివాది పార్వతి గారు నాకు తెలుసు. కొంత కాలంపాటు స్నేహితులుగా ఉన్నాం. నాకూ, ఆమెకూ వివాహం కాలేదు. ఆమె పెట్టిన కేసు అబద్ధం-కేసు కొట్టివేయమని కోర్టువారిని ప్రార్థిస్తున్నాను..." అన్నాడు చాలా క్లుప్తంగా.

పార్వతి తన లాయరు అవధానులు వెనక నిలబడింది. పిల్లవాడ్ని ఎత్తుకొని, పార్వతి తల్లి వెనగ్గా కూర్చుంది.

"అవధానులు గారూ, మీరు అడగండి" అన్నారు జడ్జిగారు.

అవధానులుగారు, వెంకటేశ్వర్లు మొహంలో సూటిగా చూస్తూ, "ప్రస్తుతం మీరు ఏ ఊళ్లో ఉన్నారు?" అన్నారు.

"చెన్నైలో."

"ఏమి చేస్తున్నారు?"

"సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా-కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను."

"విశాఖ వదిలి ఎంత కాలమైంది?"

"రెండు సంవత్సరాలు అవచ్చు."

"మీకు వివాహం అయిందా?"

"కాలేదు."

"పార్వతి మీకేమవుతుంది?"

"జస్ట్... ఓ ఫ్రెండ్."

"పార్వతి మెళ్లో తాళి కట్టలేదా?

వెంకటేశ్వర్లు చీకాకు పడటం చూసి, అవధానులు, వెంకటేశ్వర్లుకి రెండు ఫోటోలు చూపించి, "ఇవి ఎవరివి? అని అడిగాడు.

వెంకటేశ్వర్లు, రెండు ఫోటోలూ పరిశీలనగా చూసి. "అవును, ఆ రెండూ నా ఫోటోలు" అన్నాడు.

"ఒకదానిలో తాళి కట్టినట్టు, మరోటి, బీచ్‌లో పక్కపక్కన కూర్చొని తీయించుకున్న ఫోటో అవునా?" అని అవధానులు గద్దించాడు.

"అవును."

"భార్య కాని స్త్రీ మెళ్లో, ఫ్రెండ్‌కి తాళి కడతారా?" అడిగాడు అవధానులు

కోర్టులో అందరూ పెద్దగా నవ్వారు.

వెంకటేశ్వర్లు మొహం చిన్న పుచ్చుకొని కోర్టు హాలంతా కలియచూశాడు.

"మీరు పేరు మార్చుకొన్నారుగా?"

"అవును. ప్రస్తుతం నా పేరు శ్రీకాంత్."

"పార్వతిని వదిలేసి-పేరు మార్చుకొని చెన్నైలో కొత్త అవతారం ఎత్తారు కదా?" అడిగారు పార్వతి లాయరు అవధానులు.

# అధివాస్తవిక కథలు

'విలోమం' అంటే తలకిందులు. మన జీవనవిధానం అస్తవ్యస్తంగా ఉందనీ, మనవి విలోమజీవితాలనీ నగ్నముని చెప్పదలచుకున్నారు. అందుకుగాను భావవ్యక్తీకరణలో, పాత్రచిత్రణలో, కథాకథనంలో వీరి కథలారూ కొత్త పుంతలు తొక్కుతాయి. ఆంధ్రదేశంలో చాలామంది పాఠకులకు, నగ్నముని, దిగంబరకవులలో ఒకరుగా మాత్రమే తెలుసు. కాని ఆయన నటుడు, కథకుడు, యింకా బహుముఖప్రజ్ఞలున్న వ్యక్తి అని కొందరికి మాత్రం తెలుసు. ఈ కథల కన్నా ముందుగా 'నగ్నముని కథలు' అనే సంపుటి వెలువడింది. కవులు కథలు రాస్తే కవిత్వశైలి కనబడక పోదు. శ్రీశ్రీ, ఆరుద్ర, తిలక్, దాశరథి, అనిసెట్టి, సోమసుందర్, కథలు వ్రాసినవాళ్లే! వీరి కథల్లో అధివాస్తవికత కనిపిస్తుంది. ఘోరాలు చూడగలగడం తప్ప ప్రతిఘటించలేని స్థితికి చేరిన ఎమర్జెన్సీ కాలంలో, నగ్నముని తన ఆలోచనలను సమన్వయిస్తూ వ్రాసిన కథలు యివి.

తొలి కథ పేరొక వింతగా తోస్తుంది. 'ఇందుమూలముగా/ సమస్తమైనవారికీ, మన ముఖాలు కాళ్లూ చేతులూ/ వగైరా సర్వాంగాలను గురించీ/ తెలియజేయడ మేమనగా..' విషయమేమిటంటే ఇది ఎత్తుగడే గమ్మత్తు. ఇక్కడ రచయిత గడ్డం చేసుకోబోతూ అద్దంలో చూస్తే మెడ దాకా కనిపిస్తుంది. ముఖం కనబళ్లేదు. అప్పుడు భార్య ముఖం అరువు తెచ్చుకుంటాడు. రెండో కథ 'పులి బెబ్బులి.' టూకీగా దీని సారాంశం కూడా విలక్షణతనే పుణికి పుచ్చుకుంది. పెద్దపులి లాంటి భయంకరమైన అందమైన అడవి మనిషి నగరానికి వ్యాపారం చెయ్యడానికొస్తాడు. అదే ముఖంతో వ్యాపారం చేస్తే, జనం జడుసుకు చస్తారు. అతని మిత్రులు అతగాడికి నువ్వు ఆవుదో లేక ఎద్దుతో తల తగిలించుకొమ్మని సలహా యిస్తారు. 'శిశుపాత్ర' కథ ఓ గుమాస్తాకి సంబంధించినది. నాలుగు 'లైలా మజ్నూ' చూడ్డానికి 'లైలా మజ్నూ' అనిపిస్తుంది. దీనిలో 'లైకా' కుక్క పేరు. దీనిలో నాయకుడు కుక్కుటేశ్వరరావు. ఇతగాడు ప్రసార మాధ్యమాల్ని అన్నింటినీ నమ్ముతాడు.




'గ్రహణం' పెద్ద కథ యిది. శిల్పం దృష్ట్యా మంచి కథ, దీనితో కథకుడు కుహనా ప్రజాస్వామ్య పిశాచాల్ని, వందిమాగధగణాన్నీ పాతేయమని ఎలుగెత్తి చాటుతూ, అప్పుడే గ్రహణం విడుస్తుందీ చెబుతాడు. 'సిమెంటు సంతతి' కథ ఆగ్రహావేశపరుడైన కవి, రాజకీయనాయకజంతువుల మీద కసి కొద్దీ వ్రాసిన వచనకవిత అని అభివర్ణించవచ్చు. తొలిసారిగా 1976లో ప్రచురితమైన ఈ కథాసంపుటి, 2002లో పునర్ముద్రణకు నోచుకున్నది. రెండో ముద్రణలో, కొందరి కథాపరమైన వివరణలు చోటు చేసుకున్నై!

భారతజాతికి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు కవులు, రచయితలు, కళాకారులు, తమ తమ స్వభావానుగుణంగా స్పందించడమనేది సర్వసాధారణం. ఈ నగ్నముని గార్ని ఇందిరమ్మ ఎమర్జెన్సీ కాలంలో అరెస్టు చేసి, ఉద్యోగం ఊడగొట్టింది ప్రభుత్వం. అప్పుడే కథల్ని మునిగారు వ్రాయడం జరిగింది.

**-డా|| మంతెన**

**విలోమకథలు (కథల సంపుటి)**
**రచయిత: నగ్నముని,**
**సైజు: 1/8 డెమ్మీ,**
**వెల:రూ.50/-**
**పేజీలు: 96,**
**ప్రతులకు:**
**ప్రజాస్వామ్యప్రచురణలు,**
**ఎంఎస్ 87, మలక్‌పేట కాలనీ,**
**హైదరాబాద్-36;**
**విశాలాంధ్ర బుక్ హౌస్**
**అన్ని బ్రాంచీలు**
**మరియు**
**దిశ బుక్ హౌస్,**
**హైదరాబాద్.**

---

వెంకటేశ్వర్లు మౌనంగా వుండిపోయాడు.

"వెంకటేశ్వర్లుగారూ, మరో ప్రశ్న. పార్వతి దగ్గరున్న పసివాడు ఎవరి కొడుకు?"

"సారీ... సార్... నాకు తెలియదు."

"అంటే నీ కొడుకు కాదా?"

"కాదు... నా కొడుకు కాదు!"

అవధానులు, కోర్టువారి ముందు వెంటనే పిటిషన్ ఇచ్చాడు, డి.ఎన్.ఏ. టెస్ట్ చేసి నిర్ధారణ చెయ్యాలని.

శ్రీకాంత్ లాయరు వీరారెడ్డిగారు వెంటనే అభ్యంతరం చెప్పారు. "డి.ఎన్.ఏ టెస్టుకీ, ఈ కేసుకీ సంబంధం లేదు. ఇప్పుడు రుజువు కావలసింది వివాహం జరిగిందా, లేదా అని."

రెడ్డిగారి అభ్యంతరంతో కోర్టు ఏకీభవించింది.

వెంకటేశ్వర్లు, ధైర్యం పుంజుకొని అన్నాడు, "నేను పార్వతి మెళ్లో తాళి కట్టింది నిజం. నేను హిందువుని. ప్రథమశ్రేణి కులంలో జన్మించాను. మా సంప్రదాయప్రకారం 'సప్తపది' జరగాలి. అది జరగనంత వరకు వివాహసంబంధం లేదు" అన్నాడు.

అందరూ నిర్ఘాంతపోయారు.

మీనాక్షి మొహం ఎర్రబడింది. "చీట్!" అన్న మాట వనజకీ, రామారావుకీ వినిపించింది.

అవధానులకు వెనక నిలబడిన పార్వతి, దుఃఖాన్నీ, పౌరుషాన్నీ, కోపాన్నీ పట్టలేక గబాలున ముందుకొచ్చి-శ్రీకాంత్ కాలర్ పట్టుకొని, "ఇంత మోసం చేస్తావా? మెళ్లో తాళి కట్టి సంవత్సరం పాటు కాపురం చేసి, పిల్లవాడ్ని కని 'సప్తపది' జరగలేదు-వివాహం కాలేదం టావా?" అని భోరున ఏడ్చింది.

మీనాక్షి, వనజ, రామారావు, పరుగున పోయి, పార్వతిని పట్టుకొని ఇవతలకి తీసుకొచ్చారు.

శ్రీకాంత్ నివ్వెరపోయాడు. మీనాక్షిని చూసి చకితుడయ్యాడు.

తన క్లయింట్ దురుసుగా ప్రవర్తించినందుకు అవధానులు కోర్టుకి క్షమాపణ చెప్పుకున్నాడు. సద్దు మణిగింది.

మీనా కోర్టు అనుమతితో, తాను ఎవరో చెప్పి తన, సంగతి నిర్భయంగా తెలియచేసి, సమస్య పరిష్కారానికి రెండు రోజులు గడువు ఇమ్మనమని అడిగింది.

కోర్టు బైటకొచ్చిన తరువాత, మీనా, శ్రీకాంత్‌తో, "శ్రీకాంత్., జరిగిన దాని కోసం విచారించకు. నాకు అంతా అర్థమైంది. నీకు నా మీద ఏ మాత్రం అభిమానమున్నా, అందరూ హాయిగా ఉండాలంటే నువ్వు పార్వతిని స్వీకరించు" అని అన్నది.

పరితప్తహృదయంతో 'కళ్లు' తుడుచుకొంటూ పార్వతి చంకనున్న పిల్లవాడిని ఎత్తుకొన్నాడు శ్రీకాంత్. ■